

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 12-04-2025 | సంపుటి - 22 | సంచిక - 348 | రూ : 4 | పేజీలు: 8


## ఆ భూముల్లో
# రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం

- టీజీఐఐసీకి కంచ గచ్చిబౌలి భూముల హక్కు బదిలీ చేయకుండానే బ్యాంకు రుణం
- ఈ వ్యవహారంలో సూత్రధారి ముఖ్యమంత్రి
- సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ కేంద్ర సంస్థలకు ఫిర్యాదు చేస్తాం: కేటీఆర్
- ఇందులో భాజపా ఎంపీ ప్రమేయమూ ఉందని ఆరోపణ

2లో





## 'భూభారతి'...
# వస్తోంది!

- ధరణి స్థానంలో రానున్న నూతన పోర్టల్
- ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్:** తెలంగాణలో నూతన రెవెన్యూ చట్టం అమల్లోకి రానుంది. ఆర్వోఆర్ 2020 స్థానంలో ఆర్వోఆర్ 2025 'భూభారతి' చట్టాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అమల్లోకి తీసుకురానున్నారు. దీంతోపాటు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు మ్యుటేషన్ల ఫోర్టల్ 'ధరణి' స్థానంలో భూభారతి పోర్టల్ సైతం అందుబాటులోకి రానుంది. ఈ నెల 14న హైదరాబాద్‌లోని శిల్పకళా

తరువాయి 2లో

# మూడు దశలు.. ముప్పతిప్పలు
## ఎల్ఆర్ఎస్‌ను వీడని సాంకేతిక సమస్యలు

- ముందుకు, వెనక్కి తిరుగుతున్న దరఖాస్తులు
- సమాధానం చెప్పలేక తలపట్టుకుంటున్న అధికారులు

**హైదరాబాద్:** ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం) కోసం ప్రభుత్వం కల్పించిన వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)ను సాంకేతిక సమస్యలు వీడటం లేదు. ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. లేఅవుట్లకు సంబంధించి కొన్ని వందల దస్త్రాలు ఎల్ 2, ఎల్ 3 స్థాయిలో కనిపించక పోవడంతో ప్రక్రియ అసంపూర్తిగా నిలిచిపోతోంది. వివిధ దశల్లో జరగాల్సిన ఈ మొత్తం వ్యవహారం ఎక్కడికక్కడ ఆగిపోతుండటంతో దరఖాస్తుదారులకు సమాధానం చెప్పుకోలేక కిందిస్థాయి సిబ్బంది నానాపాట్లు పడుతున్నారు. మొత్తంగా సాఫ్ట్‌వేర్ లోపాల కారణంగా ఉత్పన్నమవుతున్న ఈ సమస్యలు ఓటీఎస్ పథకం లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నాయి. స్థలాల క్రమబద్ధీకరణకు 25 శాతం రాయితీతో అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియ అమలులో భాగంగా రెవెన్యూ, నీటిపారుదల శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని..పురపాలికల్లో ఉన్న సమాచారంతో సమన్వయం చేసేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)

తరువాయి 2లో




## ప్రతిపక్షాలకు..
# 'పరివార్' ముఖ్యం

- వారణాసి పర్యటనలో ప్రధాని మోదీ విమర్శ

వారణాసి: అధికార కాంక్షతో ఉన్నవారు సొంత కుటుంబాల అభివృద్ధిపైనే దృష్టి పెడతారని, తమ ప్రభుత్వం మాత్రం సమ్మిళిత ప్రగతి కోసమే పనిచేస్తోందని విపక్షాలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని

తరువాయి 2లో






## 'అమ్మ పేరిట ఓ మొక్క'ను
# మేమూ అనుసరిస్తాం

- స్లొవేకియా అధ్యక్షుడి ప్రకటన
- భారత్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

2లో

# అవినీతి రహిత పాలనే లక్ష్యం

- ఇచ్చిన ఇళ్ల పట్టాలు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు : మంత్రి లోకేశ్

2లో



# ఇతర నగరాల్లోనూ
## దాడులకు కుట్ర

- 26/11 మారణహోమం తరహాలో జరపాలని రాణా ప్రణాళికలు
- కోర్టుకు నివేదించిన ఎన్ఐఏ

**దిల్లీ:** ముంబయి ఉగ్రదాడి (26/11) ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ రాణా.. అదే తరహాలో భారత్‌లోని బహుళ నగరాల్లో మారణహోమానికి భారీ ప్రణాళికలు రచించాడని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పేర్కొంది. సంబంధిత వివరాలను వెలుగులోకి తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపింది. ఇన్నేళ్లూ అమెరికాలో ఉన్న

తరువాయి 2లో





# ఫ్యూచర్ సిటీకే మెట్రో

- విస్తరణ ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- పర్యాటక ఆకర్షణగా మీరాలం చెరువు
- ఆర్ఆర్ఆర్ సమీపంలో డ్రైపోర్ట్ నిర్మాణం
- లేక్ వ్యూ పార్కులో జ్యోతిరావ్ పూలే విగ్రహం
- సమీక్ష సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

2లో

## బీసీల సంక్షేమానికి
# రూ.48 వేల కోట్లు

- పూలే స్ఫూర్తితోనే సుపరిపాలన అందిస్తున్నాం
- పీ4లో లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తాం
- ఆగిరిపల్లి 'ప్రజావేదిక'లో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో



# ఫ్యూచర్ సిటీకీ మెట్రో

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీలోని 'యంగ్ ఇండియా స్కిల్స్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ' వరకు 40 కి.మీ. మేర మెట్రో రైలు మార్గాన్ని విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలోని చారిత్రక మీరాలం చెరువును సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయాలని, అందులోని దీవులను డెస్టినేషన్ వెడ్డింగ్‌కు చిరునామాగా తీర్చిదిద్దాలన్నారు. ప్రాంతీయ వలయ రహదారి (ఆర్‌ఆర్ ఆర్) సమీపంలో.. రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని సూచించారు. నెక్లెస్ రోడ్‌లోని ఐమ్యాక్స్ ఎదురుగా ఉన్న లేక్‌వ్యూ పార్కులో మహాత్మా జ్యోతిరావ్ పులే విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి శుక్రవారం పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ అంశాలపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూఘాట్‌లో చేపట్టనున్న 'గాంధీ సరోవర్' పనులు, మీరాలం చెరువుపై నిర్మించతలపెట్టిన తీగల వంతెన డిజైన్లను ఆయన పరిశీలించి సూచనలిచ్చారు. మెట్రో రెండో దశ విస్తరణ సన్నాహాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.), రాయదుర్గం కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్ చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్‌పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్‌హయత్ నగర్ (7.1 కి.మీ.) మార్గాల్లో మొత్తం 76.4 కి.మీ. విస్తరణకు రూ.24,269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ''దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుంది. భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట వరకు పొడిగించాలి. దీనికి కూడా డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలి. ఇందులో హెచ్ఎండీఏ, ఎఫ్‌సీడీఏ (ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ)ను భాగస్వాములను చేద్దాం.

*** 'మీరాలం'పై వంతెనకు జూన్‌లో టెండర్లు**

మీరాలం చెరువు ప్రాంతంలో రిసార్టులు, హోటళ్లు, వివాహాది శుభకార్యాలకు ఉపయోగపడే సౌకర్యాలతోపాటు పర్యాటక ఆకర్షణగా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలి. బెంగళూరు జాతీయ రహదారిని, చింతల్‌మెట్‌ను కలుపుతూ చెరువుపై 2.5 కి.మీ పొడవున నాలుగు వరుసల్లో వంతెనను నగర సంస్కృతిని ప్రతిబింబించే ఆర్చ్‌లతో అద్భుతంగా నిర్మించాలి. దీనికి జూన్‌లో టెండర్లు పిలవాలి. ప్రభుత్వ నిధులతోనే రూ.500 600 కోట్లతో పనులు పూర్తి చేద్దాం. ఈ వంతెనను పక్కనున్న జూపార్కుతోనూ అనుసంధానం చేయాలి. జూ స్థాయిని పెంచే ప్రణాళికలపై సంబంధిత అధికారులతో చర్చించాలి. చెరువులోని మూడు పెద్ద దీవులను పీపీపీ పద్ధతిలో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుదాం. సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే'ను తలపించేలా.. పక్షులకు స్వర్గధామంగా, జలపాతాలతో అభివృద్ధి చేద్దాం.

*** గండిపేట నుంచి 2 కి.మీ. వరకు..**

బాపూఘాట్ వద్ద ఏర్పాటు చేసే ఎత్తయిన మహాత్మాగాంధీ విగ్రహం చుట్టూ విశాలమైన స్మృతివనాన్ని అభివృద్ధి చేసే పనులకు డీపీఆర్ రూపొందించాలి. ఇప్పటికే పూర్తయిన హైడ్రాలజీ నివేదికను మరోసారి జాతీయ హైడ్రాలజీ సంస్థ (ఎన్ఐహెచ్)తో అధ్యయనం చేయిద్దాం. గండిపేట నుంచి 2 కి.మీ. పొడవున మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును మొదటి దశలో చేపడదాం. పూర్తిస్థాయిలో అభివృద్ధి జరిగితే మూసీ నది ఎంత అందంగా మారుతుందో తెలియజెప్పేలా ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దుదాం.

*** మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి**

హైదరాబాద్‌విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి డీపీఆర్ తయారీకి కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఇటీవల ఆదేశించినందున ఆ పనులపై దృష్టిసారించాలి. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి భూసేకరణ, దక్షిణ భాగం డీపీఆర్ త్వరగా పూర్తి చేయాలి. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌తో అనుసంధానించేలా హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి ప్రతిపాదనలు తయారు చేయండి. పంట కాలం పూర్తవుతున్నందున రైతులతో మాట్లాడి జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ పూర్తి చేయాలి. ఔటర్ రింగు రోడ్డు నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకు రేడియల్ రోడ్లు, ఆర్‌ఆర్‌ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలి'' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశాల్లో సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్ రంజన్, వికాస్ రాజ్, పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, సీఎం ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ జేఎండీ గౌతమి, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమానికి రూ.48 వేల కోట్లు

ఏలూరు: 'జ్యోతిరావ్ పులె ఆశయాలే స్ఫూర్తిగా కూటమి సర్కారు సుపరిపాలన సాగిస్తోంది. తెదేపాకు వెన్నెముకలా నిలిచిన బీసీల రక్షణకు, అభ్యున్నతికి కట్టుబడి ఉంటాం. బీసీల సంక్షేమానికి రూ.48 వేల కోట్లు ఖర్చు చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు ఆర్థిక దన్ను అందించేందుకు రూపొందించిన పీ4 కార్యక్రమం.. ఆర్థిక అసమానతలు రూపుమాపే బ్రహ్మాస్త్రంలా పని చేస్తుందన్న నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో నిర్వహించిన జ్యోతిరావ్ పులె జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లిలో ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడారు. 'పీ4 ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం. సంక్షేమ వసతిగృహాలకు రూ.405 కోట్లు ఇచ్చాను. సివిల్స్, గ్రూప్ పరీక్షలు రాసే విద్యార్థులకు శిక్షణ శిబిరాలు, బీసీ స్టడీ సర్కిళ్లు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. అమరావతిలో ఒక బ్యాచ్‌లో 500 మందికి ఉచితంగా సివిల్స్ శిక్షణకు కేంద్రాన్ని పెడుతున్నాం. డీఎస్సీ అభ్యర్థులకు సైతం ఉచిత శిక్షణకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఆదరణ పథకం కింద ఏటా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తాం. అప్పులు చేసి సంక్షేమం అమలు చేస్తే రాష్ట్రం కష్టాల్లో కూరుకుపోతుంది. అందుకే సంపద సృష్టించి సంక్షేమానికి ఖర్చు పెడతాం' అని సీఎం వివరించారు.

**బీసీల రక్షణకు నాదీ పూచీ**

'పులె బాటలోనే ఎన్టీఆర్ మహిళల విద్యకు పెద్దపీట వేసి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. తెదేపా అధికారంలోకి వచ్చే వరకు బీసీలకు న్యాయం జరగలేదు. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ చట్టం మాదిరిగానే త్వరలో బీసీలకు సైతం రక్షణ చట్టం తీసుకొస్తాం. దీనిపై ఇప్పటికే సబ్ కమిటీ వేశాం. ఆ నివేదిక ఆధారంగా చట్టాన్ని రూపొందిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గించింది. మళ్లీ 34 శాతానికి పెంచుతాం. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తాం. నాయీబ్రాహ్మణ, ఎంబీసీ ఫెడరేషన్, బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. బీసీ భవనాలు ఏర్పాటు చేస్తున్నాం. బీసీ విద్యార్థులకు గురుకుల పాఠశాలల ఏర్పాటుతోపాటు విదేశాల్లో చదువుకునేందుకు ఒక్కో విద్యార్థికి రూ.15 లక్షలు ఇస్తాం' అంటూ సీఎం భరోసా నింపారు. 'బీసీల ఆదాయం పెంచేందుకు కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాలు కేటాయిస్తున్నాం. నేతన్నలకు ఉచిత విద్యుత్తు సదుపాయం కల్పిస్తున్నాం. బీసీలకు సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు కోసం 2 కిలోవాట్లకు రూ.80 వేలు, 3 కిలోవాట్లకు రూ.98 వేల రాయితీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పని చేసే నాయీబ్రాహ్మణుల వేతనం రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచాం' అని సీఎం చెప్పారు.

**వ్యక్తిత్వ హననాన్ని సహించను**

'సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతున్నారు. వ్యక్తిత్వ హననం చేస్తే వాళ్లకు అదే చివరిరోజు అవుతుంది. తప్పు చేసిన వారి విషయంలో చండశాసనుడిలా మారతా' అని చంద్రబాబు హెచ్చరించారు. 'వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని ప్రచారం నమ్మి మోసపోయా. అది గొడ్డలి వేటు అని ఆ తర్వాత కానీ తెలియలేదు. తప్పుడు ప్రచారం చేసినా, తప్పుగా మాట్లాడినా చర్యలు తప్పవు. గత పాలనలో ఎవరూ స్వేచ్ఛగా తిరగలేదు. మా ప్రభుత్వం ఇస్తున్న స్వేచ్ఛను ఎవరూ దుర్వినియోగం చేసుకోవద్దు' అని హితవు పలికారు. కార్యక్రమాల్లో మంత్రులు సవిత, పార్థసారథి, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆ భూముల్లో రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వెనుక రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం జరిగిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. టీజీఐఐసీకి కేవలం జీవో ద్వారా భూ కేటాయింపులు మాత్రమే చేశారని, సాంకేతికంగా భూముల బదాలాయింపు ప్రక్రియ జరగనే లేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో థర్డ్ పార్టీ సంస్థలు కీలకంగా వ్యవహరించాయని, ఏ ప్రాతిపదికన ఆ సంస్థలను ఎంపిక చేశారో ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. భూ యాజమాన్య హక్కు ఎవరికి ఉందో తెలుసుకోకుండానే ఐసీఐసీఐ బ్యాంకు రూ.10 వేల కోట్ల రుణానికి బాండ్లు ఎలా ఇచ్చిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కుంభకోణం వెనుక సూత్రధారి ముఖ్యమంత్రేనని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. శుక్రవారం కేటీఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ''ఇదొక నేరపూరిత కుట్ర. 'రిజర్వ్ ఫారెస్ట్' అని ప్రత్యేకంగా నిర్ధారించకపోయినా అడవులకు ఉండాల్సిన లక్షణాలు ఉన్నపక్షంలో యాజమాన్య హక్కులు ఎవరి పేరు మీద ఉన్నప్పటికీ దాన్ని అటవీ భూమిగానే గుర్తించాలని 1996లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. 1980 ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ ప్రకారం అటవీ భూములను తాకట్టు పెట్టే లేదా అమ్మే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు. ఒక భాజపా ఎంపీ సహకారంతో 'ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే కంపెనీని ఇందులోకి తీసుకొచ్చారు. ఆ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.169 కోట్ల కమీషన్ చెల్లించింది. ఆ తర్వాత 'బీకాన్ ట్రస్టీషిప్' అనే కంపెనీని ముందుపెట్టి తెర వెనుక కుట్రను అమలుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఎకరం రూ.75 కోట్ల చొప్పున ఆ 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి బదలాయిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో ఇచ్చింది. తొలుత ఆ భూమి విలువను రూ.30 వేల కోట్లుగా ప్రకటించి, ఆ తర్వాత రూ.16,640 కోట్లకు కుదించింది. విలువను తగ్గించడం ద్వారా తమకు సంబంధించిన వారికి చవగ్గా భూములను కట్టబెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కుట్రపన్నారు. ఎలాంటి పరిశీలన చేయకుండానే, సేల్‌డీడ్ లేని భూమికి ఐసీఐసీఐ బ్యాంకు రూ.10 వేల కోట్ల విలువైన బాండ్లు ఇచ్చింది. దీనిపై సీబీఐ, ఆర్‌బీఐ గవర్నర్, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్, సెబీ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలకు మా పార్టీ తరఫున ఆధారాలతో సహా ఫిర్యాదు చేయబోతున్నాం'' అని కేటీఆర్ పేర్కొన్నారు. మరో రూ.60 వేల కోట్ల భూదోపిడీకి కూడా ప్రభుత్వం ప్రణాళికలు వేసిందని, ఇప్పుడు దీన్ని అడ్డుకోకపోతే ఆ వ్యవహారం కూడా కొనసాగే ప్రమాదం ఉన్నందునే తాము పోరాడుతున్నామన్నారు. పార్టీ తరఫున ప్రధానమంత్రిని, ఆర్థిక శాఖ మంత్రిని కలిసి ఈ మొత్తం వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ తెలిపారు.

## ఇతర నగరాల్లోనూ దాడులకు కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

తహవ్వుర్ రాణాను భారత్ గురువారం విజయవంతంగా దిల్లీకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అతణ్ని గురువారం రాత్రే పటియాలా హౌస్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతడిని 18 రోజులపాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

*** రాణాతో అన్నీ చర్చించిన హెడ్లీ**

ఎన్ఐఏ తరఫున సీనియర్ న్యాయవాది దయాన్ కృష్ణన్, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరేందర్ మాన్ కోర్టులో వాదనలు వినిపించారు. ఒక్క ముంబయిలోనే కాకుండా.. పలు ఇతర నగరాలనూ లక్ష్యంగా చేసుకొని దాడులకు తెగబడేలా రాణా అప్పట్లో ప్రణాళికలు రచించాడని వారు పేర్కొన్నారు. అందులో భాగంగా 2008 నవంబరు 1321 మధ్య ఆగ్రా, దిల్లీ, కోచి, అహ్మదాబాద్, ముంబయిల్లో పర్యటించాడని తెలిపారు. ఆ కుట్రల వివరాలన్నీ బయటకు రావాలంటే.. రాణాను 20 రోజులపాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగించాలని కోరారు. ముంబయి దాడి కీలక సూత్రధారుల్లో ఒకడైన డేవిడ్ హెడ్లీ.. దాడులకు సంబంధించి ప్రతి అంశాన్నీ రాణాతో చర్చించాడని పేర్కొన్నారు. కుట్రలో పాక్ జాతీయులు ఇల్యాస్ కశ్మీరీ, అబ్దుర్ రెహ్మాన్‌ల ప్రమేయం గురించీ తెలియజేశాడని వివరించారు.

*** 24 గంటలకొకసారి వైద్య పరీక్షలు**

రాణాకు ప్రతి 24 గంటలకొకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని జడ్జి ఆదేశించారు. అంతకుముందు 'మీకు న్యాయవాది ఉన్నారా?' అని రాణాను జడ్జి ప్రశ్నించారు. లేరని అతడు చెప్పడంతో.. దిల్లీ న్యాయ సేవల ప్రాధికార సంస్థ నుంచి లాయర్‌ను సమకూరుస్తామని తెలిపారు. రాణా తరఫు న్యాయవాదిగా పీయూష్ సచ్‌దేవ నియమితులయ్యారు. కోర్టు నుంచి ఎన్ఐఏ ప్రధాన కార్యాలయానికి శుక్రవారం తెల్లవారుజామున రాణాను తీసుకొచ్చారు.

## మూడు దశలు.. ముప్పతిప్పలు

(మొదటిపేజీ తరువాయి)

తో ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ తయారు చేయించారు. దరఖాస్తుదారుడి స్థలం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందా, నిషేధిత జాబితాలో ఉందా అనేది ఈ సాఫ్ట్‌వేర్ విశ్లేషిస్తుంది.

**సాఫ్ట్‌వేర్ లోపాలతో..**

వాస్తవానికి మార్చి 31 నాటికే గడువు ముగిసిపోగా, ప్రభుత్వం ఏప్రిల్ చివరి వరకూ గడువు పొడిగించింది. క్రమబద్ధీకరణ కోసం మొత్తం 25,67,495 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 20,00,495 మందికి నిబంధనల మేరకు స్థలాలు ఉన్నట్లు నిర్ధారించి.. ఫీజు చెల్లించాలంటూ లేఖలు పంపారు. మార్చి చివరి నాటికి దాదాపు ఐదు లక్షల మంది సొమ్ము చెల్లించారు. ప్రభుత్వం గడువును మరో నెల పొడిగించడంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు దీన్ని వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ దశలో అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఉదాహరణకు ఈ మొత్తం ప్రక్రియ ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 దశల్లో జరుగుతుంది. దరఖాస్తును ఎల్ 1 స్థాయిలో టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్, ఆర్ఐ వంటి వారు పరిశీలిస్తారు. అంతా సవ్యంగా ఉంటే దాన్ని ఎల్ 2కు, అక్కణ్నుంచి కమిషనర్ స్థాయిలో ఉండే ఎల్ 3కి పంపుతారు. అయితే ఎల్ 1 నుంచి ఎల్ 2కు వెళ్లిన దరఖాస్తులు చాలా సందర్భాల్లో వెనక్కి (మళ్లీ ఎల్ 1కు) వచ్చేస్తున్నాయని ఓ అధికారి వెల్లడించారు. 'ఎల్ 2 దశకు వెళ్లిన తర్వాత కొన్ని తిరస్కరణకు (రిజెక్ట్) గురవుతున్నాయి. అవసరమైన కొన్ని పత్రాలు లేవు (షార్ట్‌ఫాల్) అనే ఆప్షన్‌ను చూపుతున్నాయి తప్ప ఎల్ 3 దశకు వెళ్లడం లేదు. కొన్నిచోట్ల ఫీజు చెల్లించి, అంతా సవ్యంగా ఉందని నిర్ధారించిన (ప్రొసీడింగ్స్ జారీ అయిన) దరఖాస్తులు కూడా మళ్లీ పెండింగ్ జాబితాలో కనిపిస్తున్నాయి' అని ఆ అధికారి వాపోయారు. దరఖాస్తుదారులు ఫీజు చెల్లించేందుకు ప్రయత్నించినప్పుడు కూడా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమవుతున్నట్టు కొందరు అధికారులు తెలిపారు. 'కొందరికి తాము చెల్లించాల్సిన మొత్తం మైనస్‌లలో (10,000, 50,000 ఇలా) కనిపిస్తుండగా, మరికొందరికి వాస్తవంగా చెల్లించాల్సిన దానికంటే అధిక మొత్తం చూపుతోంది. ఆయా సాంకేతిక సమస్యలు ఎలా పరిష్కరించాలో అర్థం కావడంలేదు. ఎప్పటికప్పుడు సీజీజీని సంప్రదిస్తూ కొన్ని పరిష్కరిస్తున్నప్పటికీ కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని' వారు తెలిపారు.

## 'అమ్మ పేరిట ఓ మొక్క'ను మేమూ అనుసరిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

బ్రటిస్లావా, వియన్నా: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'అమ్మ పేరిట ఓ మొక్క'ను నాటాలన్న పిలుపు స్లొవేకియాలోనూ ప్రతిధ్వనించింది. తమ దేశంలోనూ మోదీ పేర్కొన్న మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని ఆ దేశ అధ్యక్షుడు పీటర్ పెలెగ్రిని ప్రకటించారు. స్లొవేకియాలోని పురాతన నగరం నిత్రాలో గురువారం మొక్క నాటే కార్యక్రమం సందర్భంగా భారత్‌లో 'మోదీ పిలుపు'ను పెలెగ్రినికి ఆ దేశ పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వివరించారు. మధ్య ఐరోపా దేశం స్లొవేకియాలో మనదేశానికి చెందిన టాటా మోటార్స్ జేఎల్ఆర్ ప్లాంట్ నిత్రాలోనే కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ కర్మాగారంలో పర్యటించిన అనంతరం అక్కడి స్థానిక పార్కులో పెలెగ్రిని, ముర్ము స్లొవేకియా జాతీయ వృక్షం లిండెన్ మొక్కను నాటిన సందర్భంగా భారత్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముర్ము..పెలెగ్రినికి తెలిపారు. గతేడాది ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ తల్లి పేరిట ఓ మొక్కను నాటాలని పిలుపిచ్చారు. పోర్చుగల్, స్లొవేకియాల్లో రెండేసి రోజుల చొప్పున అధికార పర్యటనలు చేపట్టిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వాటిని ముగించుకుని శుక్రవారం రాత్రి భారత్‌కు చేరుకున్నారు.

## ప్రతిపక్షాలకు 'పరివార్' ముఖ్యం

(మొదటిపేజీ తరువాయి)

పర్యటించిన ప్రధాని రూ.3,880 కోట్ల విలువైన 44 గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బహిరంగసభలో మాట్లాడుతూ.. దేశానికి సేవ చేయడంలో తమ ప్రభుత్వం 'సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్' అంటుంటే, ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అంటున్నాయన్నారు. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నామని, ఈ క్రీడల్లో రాణించడానికి యువత ఇప్పటినుంచే శిక్షణ ప్రారంభించాలని ప్రధాని సూచించారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక వారణాసిలో మోదీ జరిపిన 50వ పర్యటన ఇది. భోజ్‌పురిలో ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని.. సామాజిక సంస్కర్తలు మహాత్మా జ్యోతిబా ఫులే, సావిత్రీబాయి ఫులే దంపతులకు నివాళులు అర్పించారు.

## అవినీతి రహిత పాలనే లక్ష్యం

తాడేపల్లి, మంగళగిరి : రాష్ట్రవ్యాప్తంగా అవినీతి రహిత పాలన అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రభుత్వ భూముల్లో నివాసం ఉండే వారికి ప్రస్తుతం ఇస్తున్న శాశ్వత ఇళ్ల పట్టాలు రూపాయి ఖర్చు లేకుండా వచ్చే వారం నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, అవసరమైతే రెండేళ్ల తర్వాత ఆ పట్టాను అమ్ముకొనేందుకు కూడా హక్కు కల్పించామని తెలిపారు. కానీ ఎవరూ ఇచ్చిన పట్టాను అమ్ముకోవద్దని, ఈ ప్రాంతం భవిష్యత్తులో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని డాన్‌బాస్కో స్కూల్ సమీపంలో శుక్రవారం జరిగిన 'మన లోకేశ్‌మన ఇల్లు' కార్యక్రమంలో ఆయన మంగళగిరి రత్నాలచెరువు, తాడేపల్లి మహానాడు ప్రాంతాలకు చెందిన 1,030 కుటుంబాలకు నూతన వస్త్రాలు, పసుపు కుంకుమ ఇచ్చి ఇళ్ల క్రమబద్ధీకరణకు పట్టాలు అందజేశారు.

## 'భూభారతి' వస్తోంది!

(మొదటిపేజీ తరువాయి)

వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి చేతులు మీదుగా నూతన చట్టం, పోర్టల్‌ను ఆవిష్కరించేందుకు రెవెన్యూశాఖ ఏర్పాట్లు చేస్తోంది. కొత్త చట్టం అమలు, నియమ..నిబంధనలపై అదే రోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది.

**సాఫీగా అమలయ్యేలా మార్గదర్శకాలు**

ఈ ఏడాది జనవరి 9న 'రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ యాక్ట్2025 భూభారతి' చట్టం రూపం దాల్చింది. 19 సెక్షన్లతో ఏర్పాటైన ఈ చట్టం అమలు దిశగా అప్పట్నుంచే ప్రభుత్వం కార్యాచరణ ఆరంభించింది. భూ యజమానులు సులువుగా కొత్త చట్టాన్ని వినియోగించుకునేలా సూచనలు, సలహాలు స్వీకరించింది. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, విశ్రాంత రెవెన్యూ అధికారులతో కార్యశాలలు నిర్వహించింది. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో చట్టం అమలవుతున్నప్పుడు ఎలాంటి సమస్యలు ఎదురవుతాయనేది వారితో చర్చించింది. అప్పీళ్ల వ్యవస్థలు ఎలా ఉండాలి, ఎన్ని రోజుల్లో అప్పీళ్లు పూర్తిచేయాలి, పై అధికారులకు ఎన్ని రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలనే అంశాలపై చర్చించిన మీదట మార్గదర్శకాలు ఖరారు చేసింది. ఆబాదీ భూములకు హక్కులు, రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే పటం సమర్పణ, భూములకు గుర్తింపు సంఖ్య 'భూధార్' తదితర కీలకమైన సేవల అమలుకు కూడా కొత్త చట్టంలో మార్గదర్శకాలున్నాయి. గ్రామ, మండల స్థాయిలో ఉచితంగా సేవలు అందించేందుకు వాలంటీర్ల వ్యవస్థ, ల్యాండ్ ట్రైబ్యునళ్ల ఏర్పాటు, వివిధ స్థాయిల్లో నియామకాలకు సంబంధించిన మార్గదర్శకాలనూ ఈ చట్టంలో పొందుపరిచారు.

# మున్సిపాలిటీ వద్దని బీఆర్ఎస్ ధర్నా

* ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన
* ఎంపీడీవో,తహసీల్దార్, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు అందజేత

జిన్నారం, ఏప్రిల్ 11 : జిన్నారంలోని 10 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీగా మార్చొద్దని, గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకులు నిరసనకు దిగారు. శుక్రవారం జిన్నారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేశారు.నిరసనకు పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ కర్త ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జిన్నారం మండలాన్ని మున్సిపాలిటీగా మార్చొద్దన్నారు. గ్రామపంచాయతీ గానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం వెనుకబడిపోయిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అస్తవ్యస్తంగా ఉంటున్నాయని అన్నారు. జిన్నారం మండలాన్ని మున్సిపాలిటీగా



మారిస్తే ప్రజలకు గ్రామాలలో ఉపాధి ఉండదని, పన్నులు అధికమవుతాయన్నారు. సామాన్య జనాలు బతకడమే కష్టం అవుతుందన్నారు. మున్సిపాలిటీగా మార్చాలన్న ఉద్దేశాన్ని ప్రభుత్వం తక్షణమే విరిమించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంపీడీవో అరుణ రెడ్డి, తహసిల్దార్ బిక్షపతి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలను అందజేశారు. నిరసన కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాలలో బిజెపి గావ్ చలో కార్యక్రమం



రాజాపేట, ప్రజాస్ఫూర్తి : రాజాపేట మండలం జాల గ్రామంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గావ్ చలో కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాల లేబర్ ఇన్సూరెన్స్ , పిఎం కిసాన్ సమ్మన్ నిది , కరోనా కష్ట కాలం నుండి 2027 వరకు ఇస్తున్న ఉచిత రేషన్, వడ్లకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయడం, గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోది ఇస్తున్న నిధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆవిర్భావ దినోత్సవ జిల్లా కో కన్వీనర్ కాయితి బాల్ రెడ్డి, మండల కన్వీనర్ మెండు భగవాన్ రెడ్డి, జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు శేఖర్ రెడ్డి, జాల గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్పాల శ్రీశైలం, మునిగంటి వెంకటేష్, పిట్టల పోచయ్య గుర్రాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో చలివేంద్రం ప్రారంభం



ఆలేరు, ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో శుక్రవారం మేము సైతం స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. అనంతరం బిర్లా మాట్లాడుతూ ఇప్పటికే మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనేక రకాల సేవ కార్యక్రమాలను నిర్వహించారని ప్రజల కోసం ఈ ఎండాకాలంలో దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కోపరేటివ్ డెవలప్మేంట్ చైర్మన్ బండ్రు శోభారాణి,మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అద్యక్షులు కోండ్రాజు వెంకటేశ్వర రాజు, ఉపాధ్యక్షులు కూళ్ళ నర్సింహులు, ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్, ట్రెజరర్ చిక్క శ్రావణ్ కుమార్, సంస్థ సభ్యులు దూసరి మురళి, బండి శ్రీనివాస్, సంద ఉప్పలయ్య, మలోత్ శ్రీను నాయక్, గల్మ రాజిరెడ్డి, గాజుల వెంకటేష్, అంగడి అంజనైయులు, తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిరావు పూలే.. ఆశయాల సాధనలో యువత ముందుకు సాగాలి

* భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధనలో యువత అందరూ కూడా ముందుకు సాగాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా భువనగిరిలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు మతాలకు అతీతంగా అందరూ కూడా కలిసిమెలిసి ఉండాలని అం దరూ కూడా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.బడుగు బలహీన వర్గాల మహిళల అభ్యున్నతికై అలుపు ఎరగని



పోరాటం చేసిన మోధుడు శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఆర్డీవో క్రిష్ణా రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు,రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్, గ్రంథాలయ చైర్మెన్ అవేస్ చిస్తీ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ .గాజుల కుమార్, పిట్టల బాలరాజు,రాజశేఖర్ పెంట ప్రవీణ్ కూర శివ, డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్,తాడూరీ నరసింహ, మాజీ సర్పంచ్ నానం కృష్ణ,యడ్ల శ్రీనివాస్,మంగ ప్రవీణ్,బొల్లెపల్లి మాజి ఎంపీటీసీ గడ్డమీద చంద్రకళ, వీరస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

* మూతపడిన ఆక్సిజన్ ప్లాంట్ ను ప్రారంభించాలి
* ఆజాద్ అధికార్ సేన పార్టీ జిల్లా ఇంచార్జ్ ప్రేమ్ దయాళ్

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్.ఆర్ కిరణ్ రాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆజాద్ అధికార్ సేన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్. ఇందులో భాగంగా పలు అంశాలపై ప్రస్తావించగా సానుకూలంగా స్పందించిన సీఎంఓ అమలు దిశగా చర్యలు తీసుకుంటా అని చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మెడికల్ బోర్డు నిర్వహణ పారదర్శకంగా నిర్వహించి మెడికల్ బోర్డ్ లో కార్మికులకు నష్టం వాటిల్లకుండా న్యాయం చేయాలని అన్నారు.సింగరేణి వ్యాప్తంగా పూర్తి స్థాయిలో వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించి సిబ్బందికి పని భారం తగ్గించాలని, వైద్యానికి అనుగుణంగా అవసరమైన వైద్య పరికరాలను కొనుగోలు




చేయాలని చెప్పారు. మందుల కొరత లేకుండా పూర్తి స్థాయిలో అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు పూర్తి స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని కోరారు. మూతపడిన ఆక్సిజన్ ప్లాంట్ ను ప్రారంభించాలని. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యంతో పాటు పౌష్టికాహారం ఇవ్వాలి విజ్ఞప్తి చేశారు.

## సమాచార హక్కు చట్టాన్ని సింగరేణిలో పారదర్శకతతో నిష్పక్షపాతంగా అమలుచేయాలి

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి హాస్పిటల్ డాక్టర్.ఆర్. కిరణ్ రాజ్ కుమార్ సీఎం వో గా నూతనంగా బాధ్యతలు స్వీకరించినందున సమా చార హక్కు సాధన స్రవంతి సంస్థ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండా. శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. సమాచార హక్కు చట్టాన్ని సింగరేణిలో పారదర్శకతతో నిష్పక్షపాతంగా అమలుచేసి దరఖాస్తు చేసిన వారందరికీ పూర్తిస్థాయిలో సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుకుంటూ



అలాగే సింగరేణి మెడికల్ బోర్డులో ఎలాంటి అవకతవకలు తావివ్వకుండా అర్హులైన కార్మికులందరికీ న్యాయం చేయాలని సింగరేణి హాస్పిటల్ లో కార్మికులందరికీ అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించాలని మాయొక్క సమాచార హక్కు సాధన స్రవంతి సంస్థ ద్వారా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మురళీమోహన్, అంజాద్ పాషా, జితేందర్ రెడ్డి, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, సామాజిక న్యాయం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మ జ్యోతి రావు పూలే కార్యాచరణ మహోన్నతమైనదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కుల, లింగ వివక్షకు తావు లేకుండా, విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని, వారి ఆలోచనా విధానమే స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, పిట్ల రాంగోల్, కంచం నర్సింలు, జాల బిక్షపతి, భిక్షపతి, ఎండి.జహంగీర్, విశ్వనాథం, అనిల్, కోడె శ్రీనివాస్, కోల శ్రీకాంత్, సురోజుల నరేంద్ర చారి, మల్లెపూల సాయికృష్ణ, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మనిషిని మహోన్నతుడిగా తీర్చేది విద్య ఒక్కటే

* మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు అన్నారు.అందరికీ విద్యను అందించేలా కృషి చేసిన మహానీయుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా సైనిక్ పూరి లో జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది పూలే అని అన్నారు. సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే , చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే అన్నారు. విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే

యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి : భువనగిరి మండలం తుక్కపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంబించారు అనంతరం కుంభం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విదంగా మన రాష్ట్రంలో వరి పంట ఎక్కువ దిగుబడి అవుతుందని అన్నారు. 2లక్షల రూపాయల రుణమాఫీ చేసీ రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం వరి వేస్తే ఉరే అని అన్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతు వద్ద నుండి బియ్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు సన్నబియ్యాన్ని అందిస్తుందని ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అదే విదంగా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో క్రిష్ణా రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, గ్రంథాలయ చైర్మెన్ అవేస్ చిస్తీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్, డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్,తాడూరీ నరసింహ, మాజీ సర్పంచ్ నానం కృష్ణ,యడ్ల శ్రీనివాస్,మంగ ప్రవీణ్,బొల్లెపల్లి మాజి ఎంపీటీసీ గడ్డమీద చంద్రకళ,వీరస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్రం మొత్తం పూర్తి స్థాయిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మణుగూరు మండలంలోని బొజ్జవారి గుంపు కూనవరం రోడ్డులోని ఎస్ టి కోయ తెగకు చెందిన వంక శివలక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యంతో తయారు చేసిన వంటకాలను ఆయన చవి చూశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తన ఇంట్లో భోజనానికి రావడంతో ఆ కుటుంబానికి, ఆ గ్రామంలోని ప్రజల ఆనందానికి అవధులు లేవని తమ గ్రామంలోని నిరుపేదలైన గిరిజన కుటుంబంలో భోజనం చేయడానికి వచ్చిన ఆయనకు సన్న బియ్యం తో పాటు పాయసం, పులిహోర, సేంద్రీయ ఎరువులతో పండించిన తోటకూర పప్పు, గోంగూర చట్నీ, ఇతర ఆహార పదార్థాలను వడ్డించారు. మంత్రివర్యులు సంతోషంగా తనివి తీర భోజనము చేసిన తర్వాత కుటుంబ సభ్యులను అభినందించి ఆయన మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించేలా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉగాది పండుగ నుంచి ప్రారంభించామని సన్న బియ్యం పంపిణీ వలన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, చరిత్రాత్మకమైన ఘట్టంలో



ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని, 80 శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. అనంతరం వంక శివలక్ష్మి తన భర్త చనిపోయాడని కుటుంబ పోషణకు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని మంత్రి దృష్టికి తీసుకురాగా వారి కుటుంబానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు

## ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధి జర్నలిస్టులు

*** ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



యాదాద్రి భువనగిరి, (ప్రజాస్ఫూర్తి) : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల జర్నలిస్టులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు వార్తలు సేకరించి తమ తమ పత్రికలలో ప్రచురితం చేస్తూ ప్రజల ముందుంచుతున్న విలేకరులకు పట్టాలివ్వడం ఆనందదాయకంగా భావిస్తున్నానని అన్నారు, గత ప్రభుత్వం ఆశ చూపి ఇళ్ళ స్థలాలు ఇస్తామని మభ్య పెడుతూ కాలయాపన చేసిందని గుర్తు చేశారు, ఏళ్ల తరబడి వేచి చూస్తున్న విలేకరులకు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో తన చేతుల మీదుగా పట్టాలు అందజేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు ఇవే కాదు, నియోజక వర్గంలో పని చేస్తున్న విలేకరులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు, ఈ ప్రభుత్వం పేదల పక్షాన ఉండే ప్రభుత్వం కాబట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే విధంగా తోడ్పాటున అందిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధి లాగా పని చేసే వారే జర్న లిస్టులని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు జ్యోతిరావు పూలే ఆదర్శ పీరుడని వారి సతీమణి సావిత్రిబాయి జ్యోతిరావు పూలే ఇద్దరు కలిసి దేశంలో స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయం ఎదిరించి వారికి చదువు ద్వారానే విముక్తిని చదువుకుంటేనే వారికి న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో స్త్రీల చదువుపట్ల ఎంతగానో కృషి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శోభ, మండల విలేకరులు పాల్గొన్నారు..





## విద్యార్థుల ప్రాణాలంటే లెక్కలేదా..!

*** ఆరేళ్లుగా నరకయాతన..**

*** ఇక్కడే ఎందుకింత నిర్లక్ష్యం...**

*** ఆనాటి హడావుడి ఇన్నాళ్లుగా ఏమైంది..?**

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: అది 2019 సంవత్సరం విద్యాసంవత్సరం ముగింపునకు వచ్చే సమయం... అప్పుడే స్కూల్ విడిచిపెట్టడంతో విద్యార్థులతో కిటకిటలాడుతున్న ప్రాంతం. సరిగ్గా అప్పుడే రోడ్డు విస్తరిస్తున్నాం.. కాలువ తవ్వాలంటూ పాఠశాల ప్రహరీని కూలగొట్టేందుకు వచ్చిన జేసీబీలు... మరోవైపు విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన.... గుమిగూడిన జనం... ప్రజా సంఘాల ఆందోళన. స్కూల్ యాజమాన్యానికి, రోడ్డు విస్తరణ అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య ఘర్షణ వాతావరణం. ఇలా రెండు మూడు రోజులు ఇదే తంతు. చివరకు వేసవి సెలవుల్లో స్కూల్ ప్రహరీ కూలగొట్టి రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలం విడిచి మళ్లీ నిర్మించుకునేందుకు ఇరుపక్షాలు అంగీకారంతో ఆ సమస్య సద్దుమణిగింది. ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నడిబొడ్డున పోస్టాఫీస్ సెంటర్‌కు సమీపంలో ఉన్న సెయింట్ మేరీస్ పాఠశాల వద్ద ఆనాటి పరిస్థితి. సుమారు ఐదేళ్లు గడిచాయి మరి ప్రస్తుతం అక్కడి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ఆ ఏడాది పాఠశాలలకు వేసవి సెలవులు ఇచ్చిన వెంటనే సెయింట్ మేరీస్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ప్రహరీ నిర్మాణం పూర్తి చేసింది. తదనంతరం కాలువ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతాయని అందరూ భావించారు. కాని ఐదేళ్లుగా జాతీయ రహదారి అధికారులు పాఠశాల ఎదుట రోడ్డు, డివైడర్ నిర్మించకపోవడంతో పాఠశాల ఎదురుగా రోడ్డు ఎత్తువంపుల కారణంగా వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పాఠశాలకు వచ్చే సమయంలో, తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో విద్యార్థులు ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని రోడ్డు దాటాల్సిన పరిస్థితి నెలకొంది. సాయంత్రం వేళలో రద్దీగా ఉండే పాఠశాల ప్రాంతంలో భారీ వాహనాలు రాకపోకల వల్ల ట్రాఫిక్ లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. పాఠశాల ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణం అసంపూర్తిగా చేపట్టి వదిలివేశారు. డ్రైనేజీలో మధ్యలో గ్యాప్



ఉండడం వల్ల పిల్లలు అందులో పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిగతా రోడ్డు దాదాపు పూర్తయినా ఆరేళ్లుగా ఇక్కడ మాత్రం వదిలేశారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

*** పేరుకేనా రహదారి భద్రతా మాసోత్సవాలు..**

ప్రతి ఏడాది జనవరి నెలలో రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తూ భద్రతా నియమాలు, పాటించాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తుంటారు. హెల్మెట్ పెట్టుకోండి... నెమ్మదిగా వెళ్లండి, ట్రిపుల్ రైడింగ్ చేయొద్దు వంటి నీతివాఖ్యాలు చెప్తున్నారు తప్ప ఇలాంటి ప్రమాదకర రహదారుల వల్ల జరిగే అనర్ధాల గురించి పట్టించుకోవడంలేదని విమర్శలున్నాయి. ఆనాడు హడావుడి చేసిన జాతీయ రహదారి అధికారులు నేడు ఏమయ్యారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏదిఏమైనా సంబంధిత అధికారులు పాఠశాల ప్రాంతంలో రోడ్డు విస్తరణతోపాటు, డివైడర్ నిర్మాణం చేపట్టి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించాల్సిందిగా తల్లిదండ్రులు కోరుతున్నారు.

*** విద్య సంస్థల వద్ద కనిపించని జీబ్రా క్రాసింగ్**

కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ నుండి సింగరేణి హెడ్ ఆఫీస్ వరకు జాతీయ రహదారిలో నిత్యం భారీ వాహనాలతో రద్దీగా ఉంటుంది.. ఇదే మార్గంలో సింగరేణి పాఠశాల, సెయింట్ మేరీస్ పాఠశాల, నర్సింగ్ కాలేజీలు, ఉమెన్స్ డిగ్రీ, జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ హాస్టల్లో ఉన్నప్పటికీ వాటి ఎదుట ఎక్కడ కూడా ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన జీబ్రా క్రాసింగ్ కనిపించవు. విద్యార్థులు రోడ్డు దాటాలంటే దినదిన గండంగా మారింది..

## బుడగ జంగాల కుటుంబంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సన్న బియ్యంతో భోజనం



ఆలేరు, ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బుడిగా జంగాల కుటుంబంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి ఇంట్లో భోజనం చేస్తూ సన్నబియ్యం పథకం తో పాటు ఇతర పథకాలు ఎలా ఉన్నాయో మహిళలను అడిగి తెలుసుకున్నారు.. ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తునట్లు తెలిపారు. ఈ సన్నబియ్యం తింటూ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, బంద్రు శోభారాణి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోనరోజు వెంకటేశ్వరరావు, ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎజాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం వెంకటస్వామి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, ఎం ఎస్ విజయ్ కుమార్, చింతలఫణి శ్రీనివాస్ రెడ్డి, తుంగ కుమార్, బుగ్గ నవీన్, లాగ్గాని మురళి, సైదాపురం సురేష్, బంద్రు జహంగీర్, మల్లెల శ్రీకాంత్, కలకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, శ్రీపాల్ రెడ్డి, దూడల రాజశేఖర్, కర్రె అజయ్, అచ్చిని భిక్షపతి, మోతె వెంకటేష్, మార్క్, కాసుల భాస్కర్, చింతలపూడి లక్ష్మి, మైనార్టీ సెల్ అధ్యక్షులు బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం



ప్రజాస్ఫూర్తి, కాప్రా: వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ, కాప్రా లో డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, విట్టల్ నాయక్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన కే శెట్టి ప్రసాద్ ని, విట్టల్ నాయక్ ని అభినందించారు, చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. జమ్మిగడ్డ, ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ. కార్యక్రమంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ ,పెద్ది నాగరాజు, పెద్ది శ్రీనివాస్, అజీజ్, తాడూరి అనిల్ కుమార్, భద్రగామ నరసింహ, ప్రవీణ్ కుమార్, మామిడి శ్రీనివాస్, తాళ్లపల్లి సందీప్ గౌడ్, మేదరి రామలింగం, జమ్మిగడ్డ శ్రీనివాస్, బాజీ భాష, యు స్వామి, ఉమా, మహిళా కార్యకర్తలు, తాడూరి ఉషారాణి, భవాని, మీనా, సంధ్య, మాధవి, రాణి, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య

*** వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రసేనారెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన ఉబ్బు వెంకటయ్య ఎన్నికయ్యారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం గ్రామానికి చెందిన ఆకుల ఇంద్రసేనారెడ్డి ఎన్నికయ్యారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా బోయ వెంకటేశం, కరంటోతు శంకర్, ఢిల్లీ చంద్రకళ, సప్పిడి సంజీవరెడ్డి, కాటేపల్లి నవీన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఖాన్, చిమ్ముల వెంకట్ రెడ్డి, పబ్బు శ్రీకాంత్, మర్రి రాజిరెడ్డి, సుర్వి వెంకటయ్య, దాచేపల్లి విజయ్, గజ్జల కృష్ణమూర్తిలు ఎన్నికయ్యారు.

## పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకునే నాధుడు లేడు

*** యాదగిరిగుట్ట పేరుకు తగ్గట్టు మాత్రం ఇక్కడ పనులు జరగడం లేదు**

*** అమృత్ స్కీమ్ కింద కేంద్రం 37 కోట్లు ఇవ్వగా ఆ యొక్క పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయి**



ఆలేరు యాదగిరిగుట్ట , ప్రజాస్ఫూర్తి : బిజెపి ఆవిర్భావ వేడుకలలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు యాదగిరిగుట్ట పట్టణంలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వైజయంతి హాజరు కావడం జరిగింది పట్టణంలోని పాతగుండ్లపల్లి ,బీసీ కాలనీ,ప్రశాంత్ నగర్ లలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాలను రేషన్ షాపులను ప్రభుత్వ హాస్టల్ లను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వైజయంతి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో కనీసం కిటికీలు, తలుపులు కూడా లేవు, అంగన్వాడి కేంద్రాల్లో ఎక్కడ కిటికీలకు తలుపు లేకపోగా ఆ యొక్క పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకునే నాధుడు లేడు యాదగిరిగుట్ట పేరుకు తగ్గట్టు మాత్రం ఇక్కడ పనులు జరగడం లేదు అమృత్ స్కీమ్ కింద కేంద్రం 37 కోట్లు ఇవ్వగా ఆ యొక్క పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయి కావున అధికారులు వీటి పైన దృష్టి కేంద్రీకరించి ప్రజలకు కనీస సౌకర్యాలను అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆవిర్భావ వేడుకల కన్వీనర్ రంగసత్యం,కో కన్వీనర్ శివరాత్రి శ్రీశైలం ,పట్టణ ఉపాధ్యక్షురాలు బోడ రాధ సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి ,దొమ్మాట నరేష్, కర్రె లక్ష్మయ్య ,ఆకుల దేవేందర్ ,వాల్మీకి అజయ్ ,బండ కింది సాయి ,దొమ్మాట బాలు ,శ్రీకాంత్ ,సుధ గాని శివ ,బొమ్మ నరేష్ ,వంశీ, నరేష్ కంసాని చిన్న, భాను ,ప్రవీణ్ ,పర్వతాలు , చందు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా బాల్యం వెంకట చలపతి, ఉపాధ్యక్షునిగా రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అల్లి స్వాతి, కోశాధికారిగా జిల్లా రమేష్, గ్రంథాలయ కార్యదర్శిగా జక్కర్తి శేఖర్, సాంస్కృతిక కార్యదర్శిగా దేశబోయిన శ్రీశైలం, మహిళ ప్రతినిధిగా నకిరేకంటి జ్యోతి, సభ్యులుగా మహమ్మద్ ఖయ్యూం పాష, పిల్లలమర్రి కిరణ్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం తాజా మాజీ కార్యవర్గానికి వీడ్కోలు పలికారు. నూతన కార్యవర్గానికి స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, చెన్నూరు రాధాకిషన్ రావు, మాజీ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ సామిడి రాఘవరెడ్డి, మక్తల్ నరసింహ, తాడూరి పరమేష్, తడక మోహన్, ఎం సత్తిరెడ్డి, బిక్షపతి, పాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు ప్రజల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే తన యావత్ జీవితాన్ని అంకితం చేశాడు

*** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సంఘ సంస్కర్త , సామాజిక ఉద్యమకారుడు , బడుగు , బలహీన అభ్యున్నతికై పాటు పడిన నాయకుడు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక మంచికంటి భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు ప్రజల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే తన యావత్ జీవితాన్ని అంకితం చేశాడని, ముఖ్యంగా మురికివాడల్లోని పిల్లలకు చదువు నేర్పించడం , దేశ జనాభాలో సగమైన మహిళలకు చదువు అవసరం అని, చదువు లేకపోతే దేశం అభివృద్ధి చెందదు అనే సత్సంకల్పంతో ఎంతో దూర దృష్టితో ఆడపిల్లలకు చదువు నేర్పించేందుకు ముందుకు వచ్చిన సందర్భంలో ఆనాటి చాందసవాదులు ఆయనను ఆయన కుటుంబాన్ని అనేక అవమానాలకు గురిచేసి, ఇబ్బందులు పెట్టినప్పటికీ అనుకున్న లక్ష్యం కోసం అవిశ్రాంత ప్రయాణం చేసిన ధన్యజీవి జ్యోతిరావు పూలే అని వారు అన్నారు. మొదట తన భార్య సావిత్రి భాయి పూలే కి చదువు నేర్పించి మొట్టమొదట బాలికల పాఠశాల ఏర్పాటు చేసి స్త్రీ విద్యకి కృషి చేశారని



అన్నారు.జ్యోతిరావు పూలే ఏ అట్టడుగు వర్గాల వారి కోసం ఐతే పోరాడాడో ఆ వర్గ ప్రజలు ఐక్యం కావాలని కోరారు. నేడు దేశంలో పాలిస్తున్న బీజేపీ పార్టీ రాజ్యాంగాన్ని తొలగించి మధ్య యుగాల కాలం నాటి మనువాద సిద్ధాంతాన్ని బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తున్నదని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే కలలు కన్న సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ , డి.వీరన్న , నందిపాటి రమేష్ , అమర్ సింగ్, వై వెంకటేశ్వరరావు,నాగక్రిష్ణ , రాంచరణ్ , తదితరులు పాల్గొన్నారు.

### మహనీయుల ఆశయాల సాధనకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*** సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారన్నారు. అగ్రకులాల అహంకారాన్ని ఎదిరించి మహిళలకు బలహీన వర్గాలకు చదువు నేర్పడం కోసం తన ఇంటిని పాఠశాలగా మార్చిన గొప్ప మహనీయుడని అన్నారు, మహనీయుల ఆశయాల సాధనకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు రావుల స్వామి. పార్టీ నాయకులు పాషా వీరేష్, కీలుకానీ వెంకన్న, కనకా రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### భూమన కరుణాకర్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే..

# శ్రీవారి భక్తులు నమ్మొద్దు: భానుప్రకాష్‌రెడ్డి

తిరుపతి (భవానీనగర్): సోషల్ మీడియా వేదికగా తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని భాజపా నేత, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎస్వీ గోశాలపై దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. ఈ మేరకు తిరుపతిలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. ''ఎస్వీ గోశాలలో వంద గోవులు బక్కచిక్కి, మృత్యువాత పడ్డాయని చేసిన ఆరోపణలు వాస్తవం కాదు. శ్రీవారి భక్తులు ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మొద్దు. గోశాలలో గోవులన్నీ సురక్షితంగా ఉన్నాయి. కరుణాకర్ రెడ్డి గోశాలకు వస్తే చూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. రాజకీయ నిరుద్యోగిగా ఉన్న కరుణాకర్ రెడ్డి ఏదో ఒక విధంగా కూటమి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని, ప్రజల్లో మాపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి చెప్పిన అబద్ధాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఐదేళ్ల వైకాపా పాలనలో ధార్మిక క్షేత్రమైన తిరుమలను ధనార్జన క్షేత్రంగా మార్చేశారు'' అని విమర్శించారు.




# చేబ్రోలు కిరణ్‌ను మంగళగిరి కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు

మంగళగిరి: మాజీ సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెదేపా కార్యకర్త చేబ్రోలు కిరణ్‌ను పోలీసులు మంగళగిరి న్యాయస్థానంలో హాజరుపరిచారు. తొలుత మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్లో అతడికి ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు నిర్వహించారు. అనంతరం భారీ బందోబస్తు మధ్య కోర్టుకి తరలించారు. డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 100 మంది పోలీసులు న్యాయస్థానం వద్ద మోహరించారు. ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో వై.ఎస్.భారతిని ఉద్దేశించి కిరణ్ చేసిన అసభ్య వ్యాఖ్యలను తెదేపా అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. అతడిని తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆ వెంటనే మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో కిరణ్‌పై బెయిల్‌కు వీల్లేని కఠిన సెక్షన్ల కింద కేసు నమోదైంది. రంగంలోకి దిగిన పోలీసులు సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ ఇబ్రహీంపట్నం మధ్యలో కిరణ్‌కుమార్ ఉన్నట్లు గుర్తించి గురువారం అరెస్ట్ చేశారు.



# పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం.. కమిటీ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి: పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం, రాయితీ ఒప్పందాలపై రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. పీపీపీ విధానంలో ఆస్పత్రుల నిర్మాణంపై కేపీఎంజీ కన్సల్టెన్సీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ నివేదికపై కమిటీ అధ్యయనం చేయనుంది. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేస్తూ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీలో ఏపీఎంఎస్ఐడీసీ, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు, వైద్యవిద్యా డైరెక్టర్ ఉండనున్నారు.

# తక్షణమే ఏపీని నిలువరించాలి
## జీఆర్ఎంబీకి తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ లేఖ

హైదరాబాద్: గోదావరిబనకచర్లపై ఏపీ ముందుకెళ్లకుండా చూడాలని గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ నీటిపారుదలశాఖ ఈఎన్సీ కార్యాలయం లేఖ రాసింది. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతలపై ఎలాంటి టెండర్లు చేపట్టకుండా చూడాలని కోరింది. ''ఈ నెల 7న జరిగిన సమావేశంలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించాం. గోదావరి బనకచర్ల ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారు. కానీ, మరుసటి రోజే ఏపీ జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. ఆలస్యం చేయకుండా తక్షణమే ఏపీని నిలువరించాలి''అని లేఖలో పేర్కొంది.

# విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు.. భూసేకరణకు అధికారుల చర్యలు



అమరావతి: విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు రూపకల్పనకు గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో అవసరమైన భూసేకరణకు సంబంధించిన అంశాలపై అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు గన్నవరం, కేసరపల్లిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారులతో కలిసి విజయవాడ మెట్రో చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ జీపీ. రంగారావు పర్యటించారు. బస్టాండ్, హెచ్‌సీఎల్, కేసరపల్లి కూడలిలో 12:42 మీటర్ల నిష్పత్తితో నిర్మించనున్న మెట్రో స్టేషన్‌లకు అవసరమైన భూసేకరణపై సమాలోచనలు చేశారు. ప్రాజెక్టు మొదటి కారిడార్‌లో 26 కిలోమీటర్లు మేర మెట్రో నిర్మాణాన్ని ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కారిడార్ పీఎన్‌బీఎస్ నుంచి గన్నవరం వరకు ఉంటుంది.

# ఆస్తిపన్ను సమస్యలు ఇకపై ఆన్‌లైన్‌లోనే పరిష్కారం

**: జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి**

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ)లో ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి న్యాయం చేస్తామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. అభివృద్ధి పనుల కోసమే ఆ ఆదాయాన్ని ఖర్చు చేస్తామని చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో గ్రేటర్‌లో రూ.2వేల కోట్లకుపైగా ఆస్తి పన్ను వసూలు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కమిషనర్.. ఆస్తి పన్ను విభాగంలోని అధికారులు, సిబ్బందిని సత్కరించారు. బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ రెవెన్యూ, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లను అభినందిస్తూ ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆస్తి పన్ను చెల్లించిన నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ''ఆస్తి పన్నుకు సంబంధించిన సమస్యలను ఆరు నెలల్లో ఆన్‌లైన్‌లోనే పరిష్కరించాలని నిర్ణయించాం.

# ఏప్రిల్ 12న రిజిస్ట్రేషన్ కార్యాలయాలు పనిచేస్తాయ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 12న రిజిస్ట్రేషన్ కార్యాలయాలు పనిచేయ నున్నాయి. ఈ మేరకు ఏప్రిల్ 12ను వర్కింగ్ డేగా ప్రకటిస్తూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం యథావిధిగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొంది.



## చక్కనమ్మకు...

# చారల దుస్తులు..!

ఫ్యాషన్ ప్రపంచంలో ఎన్నో ప్యాటర్న్‌లు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ఎప్పటికీ రారాణిలా వెలిగేది మాత్రం 'యానిమల్ ప్రింట్'లే. వీటిలో మళ్లీ చిరుత, జీబ్రాల మధ్య తప్పక పోటీ ఉంటుంది. రెండింటిలో ఏది ముందంటే చెప్పడం కొంచెం కష్టమే. చిరుతంటే రాచరికం. నలుపు, తెలుపు చారల జీబ్రాలకి ఎందుకు అంత ప్రత్యేకత అంటే... ఓసారి అలా గతంలోకి తొంగి చూడాల్సిందే! పూర్వం జంతువుల వస్త్రాలను రాజులు, రాణులు ధరించేవారు. దీన్ని రాచరికానికీ, అధికారానికీ చిహ్నంగా భావించేవారు. ఇందుకు జీబ్రాలూ మినహాయింపు కాదు. వాళ్లు దీని చారలపై మనసు పడటానికి మరో కారణం దాని ప్రత్యేకతే! ఒకదాని చారలు మరోదానితో పోలవు. నలుపు మీద తెలుపా... తెలుపు మీద నల్లని చారలా? అసలు వీటికే ఎందుకిలా ఉంటాయన్న ఆసక్తి దానిమీద ఇష్టాన్ని పెంచేవి. నిజానికి ఈ ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానాలు దొరకలేదు. అందుకేనేమో శతాబ్దాలు గడుస్తున్నా ఫ్యాషన్ ప్రపంచంలో జీబ్రా చారల హవా ఇంకా నడుస్తూనే ఉంది. కాబట్టే, ఫ్యాషనిస్టులూ దీంతో ప్రయోగాలు చేస్తుంటారు. జీబ్రా ప్రింట్‌ని వేసుకోవడం ఇప్పటికీ సోషల్ స్టేటస్‌గా భావిస్తారట. అంతేనా, నలుగురిలో ప్రత్యేకంగా నిలవాలి అనుకునేవారి ఎంపికా అవుతుంటుంది. ఎంతైనా చెప్పండి... నలుపు, తెలుపు చారలు ఎన్నిసార్లని వేస్తామంటారా? కంగారే లేదు... ఈ ప్రింట్‌ని భిన్న రంగులపైనా తీసుకొస్తున్నారు. రాయల్ లుక్ కావాలంటే మీరూ ఓసారి ప్రయత్నించాల్సిందే! ఏ డ్రెస్ మీ










# మండే ఎండల్లో... ఫ్రెష్‌గా ఉండాలంటే..!

**చర్మంపై ఎండ ప్రభావం పడటం వల్ల ముఖం, కళ్లు జీవం కోల్పోతాయి. కంటి చుట్టూ నల్లటి వలయాలు, ముఖంలో తాజాదనం లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి వాటన్నింటికీ చెక్ పెట్టాలంటే ఈ టిప్స్ పాటించాల్సిందే అంటున్నారు సౌందర్య నిపుణులు.**

### గ్రీన్ టీ బ్యాగులతో..

గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లే కాదు.. కెఫీన్ కూడా ఉంటుంది. సాధారణంగా కళ్లు అలసినప్పుడు ఆ టీ బ్యాగుల్ని కళ్లపై పెట్టుకోవడం తెలిసిందే. అయితే వాటి కన్నా, గ్రీన్ టీని ఐసుముక్కల్లా చేసుకొని వాడితే త్వరగా ఫలితం ఉంటుంది. ఇందుకోసం ముందుగా గ్రీన్ టీని తయారు చేసుకోవాలి. దీన్ని ఐస్ ట్రేలో వేసి ఫ్రీజర్‌లో ఉంచాలి. ఐసు ముక్కల్లా తయారయ్యాక కళ్లపై పెట్టుకుంటే చాలు. లేదంటే ముఖానికి రాసుకొని కాసేపయ్యాక కడిగేసినా కళ తగ్గిన ముఖంలో ఎంతో మార్పు కనిపిస్తుంది.

### ముఖంపై రుద్దుకోవాలి..

మేకప్ వేసుకోవడానికి చాలా సందర్భాల్లో సమయం ఉండకపోవచ్చు. అలాగని మేకప్ లేకుండా కొన్నిసార్లు బయటికి వెళ్లలేకపోవచ్చు. ఇలాంటప్పుడు ఒకటి లేదా రెండు ఐసు ముక్కల్ని తీసుకొని ముఖంపై రుద్దుకోవాలి. ముఖంలో రక్తప్రసరణ



పెరిగి, చాలా తక్కువ సమయంలోనే తాజాగా మారిపోతుంది. ఇలా తరచూ చేయడం వల్ల ముడతల ప్రభావం కూడా తగ్గుతుంది. ఎండ వల్ల కమిలిన చర్మానికి సాంత్వన చేకూరుతుంది.

### కీరదోసతో..

చర్మాన్ని మెరిపించాలను కుంటున్నారా.. కీరదోస ఐసు వాడి చూడండి.. కీరదోస గుజ్జులో కొద్దిగా నిమ్మరసం, తేనె కలపాలి. తర్వాత ఐస్‌ట్రేలో వేసి ఫ్రీజర్‌లో ఉంచేయాలి. ఈ మిశ్రమం ఐస్‌ముక్కల్లా అయ్యాక ముఖం, మెడకు రాసుకోవాలి. ఐదు నిమిషాల తర్వాత కడిగేసుకుంటే చాలు. ఇది మురికిని తొలగించి, ముఖాన్ని శుభ్రపరుస్తుంది. తద్వారా చర్మం కాంతివంతమవుతుంది.

### కలబంద గుజ్జుతో..

కలబంద గుజ్జును ఐస్‌ట్రేలో వేసి ఫ్రీజర్‌లో ఉంచేయాలి. కాసేపటి తర్వాత ముఖానికి రాసుకొని నెమ్మదిగా మర్దన చేయాలి. ఇలా చేయడం వల్ల ఎండ కారణంగా కమిలిన చర్మం తాజాగా





మారుతుంది. చర్మంపై వేడి ప్రభావం కూడా తగ్గుతుంది.

### గులాబీ నీటితో..

కళ్ల అడుగున నల్లటి వలయాలు ఇబ్బంది పెడుతున్నాయా.. అయితే ఓ పని చేయండి. గులాబీ నీటిని గోరువెచ్చగా చేసి అందులో కీరదోస రసం కలపాలి. ఈ మిశ్రమాన్ని ఐస్‌ట్రేలో వేసుకొని ఫ్రీజర్‌లో ఉంచాలి. తర్వాత ఆ ఐసు ముక్కలను కళ్లపై పెట్టుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల కళ్ల కింద ఏర్పడిన నల్లటి వలయాలు దూరమవడంతో పాటు ఉబ్బిన కళ్లకు సాంత్వన చేకూరుతుంది.



# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



**టోకీస్:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిశాయి. ప్రతీకార సుంకాల అమలును వాయిదా వేస్తున్నట్లు అమెరికా ప్రకటించిన నేపథ్యంలో సూచీలు దూసుకెళ్లాయి. మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ దాదాపు వెయ్యి పాయింట్ల వరకు పెరిగింది. చివరి వరకు అదే జోరును కొనసాగించింది. జూలై 9 వరకు అదనపు సుంకాలను అమలును వాయిదా వేస్తున్నట్లు అగ్రరాజ్యం ప్రకటించింది. ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాకు వస్తువులను ఎగుమతి చేసే భారత్ సహా 60 దేశాలపై సుంకాలను విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మార్కెట్లలో ర్యాలీ కొనసాగింది. ఉదయం సెన్సెక్స్ 74,835.49 వద్ద లాభాల్లో మొదలైంది.

ఇంట్రాడేలో 74,762.84 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 75,467.33 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 1,310.11 పాయింట్ల లాభంతో 75,157.26 వద్ద ముగిసింది. నిఫ్టీ 429.40 పాయింట్లు పెరిగి 22,828.55 వద్ద స్థిరపడింది. దాదాపు 3,006 షేర్లు లాభపడ్డాయి, 807 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో హిందాల్కో ఇండస్ట్రీస్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, కోల్ ఇండియా, జియో ఫైనాన్షియల్ భారీగా లాభాలను ఆర్జించాయి. టీసీఎస్, ఏషియన్ పెయింట్స్, అపోలో హాస్పిటల్స్ నష్టపోయాయి. మెటల్ ఇండెక్స్ 4 శాతం పెరగ్గా.. ఆటో, ఆయిల్, గ్యాస్, పవర్, పీఎస్‌యూ, టెలికాం, ఫార్మా ఒక్కొక్కటి రెండుశాతం పెరగడంతో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.8 శాతం పెరిగింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# ట్రంప్ బెదిరింపులకు తలొగ్గని చైనా..

## అమెరికాపై 125 శాతం సుంకాలు ప్రకటించిన డ్రాగన్



**న్యూయార్క్:** అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై అమెరికా 145 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇక ట్రంప్ బెదిరింపులకు చైనా సైతం ఏమాత్రం వెనకడుగు వేయట్లేదు. అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలతో దాడి చేస్తోంది. గతంలో అమెరికా దిగుమతులపై సుంకాలు 84 శాతానికి పెంచిన డ్రాగన్.. ఇప్పుడు మరింత పెంచింది. అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది.

### చైనాపై బాదుడే బాదుడు..

గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి.

అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. ఇక ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 145 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినైట్టైంది.

### బెదిరింపులు, ఒత్తిళ్లు పనిచేయవ్

మరోవైపు అమెరికా సుంకాల యుద్ధమే చేయాలనుకుంటే.. తుదివరకూ తామూ పోరాడతామని చైనా స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అమెరికా చర్చలకు రావాలంటే తమ తలుపులు తెరిచే ఉంటాయని వెల్లడించింది. తాము ఘర్షణకు ప్రయత్నించబోమని, ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేసింది. 'చైనా వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉంది. కవ్వింపు చర్యలకు భయపడం. అమెరికా మాట్లాడాలనుకుంటే.. మా తలుపులు తెరిచే ఉంటాయి. కానీ పరస్పర గౌరవం, సమానత్వం ఆధారంగా సంభాషణ జరగాలి. చైనాతో డీల్ చేయాలంటే.. ఒత్తిడి, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటివి పనిచేయవు' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి హి యోంగ్కియాన్ అన్నారు.

# గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్‌లో లేఆఫ్స్..

## వందలాది మందిపై వేటు..!




**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, టారిఫ్ వార్, అమెరికాలో మాంద్యం భయాలు, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 100 కంపెనీలు 27 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటు వేశాయి. తాజాగా గ్లోబల్ టెక్ దిగ్గజం 'గూగుల్' ఉద్యోగులకు లేఆఫ్‌లు (%ఖుమాటటం%) ప్రకటించింది. ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్స్, క్రోమ్ బ్రౌజర్ విభాగాల్లో పని చేస్తున్న వందలాది మంది ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించింది. సంస్థలోని ఓ వ్యక్తి ద్వారా లేఆఫ్స్ విషయం వెలుగులోకి వచ్చినట్లు జాతీయ మీడియా పేర్కొంది. అయితే, ఎంతమందిపై లేఆఫ్స్ ప్రభావం పడిందన్నది కచ్చితంగా తెలియరాలేదు. కాగా, గూగుల్ నాలుగు నెలల క్రితం అంటే 2024 డిసెంబర్‌లో 10 శాతం మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అంతకుముందు ఏడాది (2023) జనవరిలో 12 వేల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఇటీవలి కాలంలో చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని కంపెనీలు పలు కారణాలు చూపుతూ పెద్దఎత్తున ఉద్యోగులను తొలగించాయి. లేఆఫ్స్.ఎఫ్‌వై వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2025లో సాంకేతిక రంగంలో 100 కంపెనీలు 27,762 మంది ఉద్యోగులను తొలగించాయి. అంతకుముందు ఏడాది టెక్ రంగంలో 549 కంపెనీలు 1,52,472 మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. 2023లో 1,193 కంపెనీలు 2,64,220 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి.

# నరైన్ ఆల్‌రౌండ్ షో..

## చెన్నై ఖాతాలో వరుసగా ఐదో ఓటమి

**చెన్నై:** ఐపీఎల్ 18వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ విజయం సాధించింది. చెపాక్ మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్‌ను చిత్తుగా ఓడించింది. బంతితో చెలరేగిన సునీల్ నరైన్(44, 3-13) ఆపై సిక్సర్లతో విరుచుకుపడగా.. ఓపెనర్ క్వింటన్ డికాక్(23) ధాటిగా ఆడాడు. కెప్టెన్ అజింక్య రహానే (20నాటౌట్), రింకూ సింగ్(15 నాటౌట్)లు దూకుడుగా ఆడి 8 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందించారు. టాపార్డర్ జోరుతో డిఫెండింగ్ ఛాంపియన్ 10.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది. ఈ ఎడిషన్‌లో వరుసగా ఐదో మ్యాచ్‌లోనూ సీఎస్కే గెలుపు తలుపు తట్టలేకపోయింది.

ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు 18వ సీజన్ ఏమాత్రం కలిసి రావడం లేదు. బ్యాటింగ్‌లో సమిష్టి వైఫల్యం ఆ జట్టును వెంటాడుతోంది. ఫలితంగా ప్రతి మ్యాచ్‌లో భారీ మూల్యం చెల్లించుకుంటోంది సీఎస్కే. శుక్రవారం చెపాక్‌లో విజయగర్జనతో అభిమానులను అలరించాలనుకున్న ధోనీ బృందానికి మళ్లీ నిరాశే మిగిలింది. 104 పరుగులస్వల్ప లక్ష్యాన్ని కోల్‌కతా ఆడుతూపాడుతూ ఛేదించింది.

ఓపెనర్లు క్వింటన్ డికాక్(23), సునీల్ నరైన్(44 :18







బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్లు)లు తొలి వికెట్‌కు 41 రన్స్ జోడించి శుభారంభం ఇచ్చారు. అయితే.. అన్షుల్ కంబోజ్, నూర్ అహ్మద్‌లు ఈ ఇద్దరినీ బౌల్డ్ చేసి బ్రేకిచ్చారు. ఆ తర్వాత అజింక్యా రహానే(20 నాటౌట్) రింకూ సింగ్(15 నాటౌట్)నింపాదిగా ఆడి జట్టును గెలిపించారు. జడేజా వేసిన 11వ ఓవర్ తొలి బంతిని రింకూ సిక్సర్‌గా మలవగా 8 వికెట్లతో కోల్‌కతా విజయం సాధించింది. భారీ విక్టరీతో కోల్‌కతా రెండు పాయింట్లతో పాటు మెరుగైన రన్‌రేటు సొంతం చేసుకోనుంది.

### దూబే పోరాటంతో..

కీలక మ్యాచ్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లు సమిష్టిగా విఫలమయ్యారు. తమ సొంత మైదానమైన చెపాక్‌లో దంచలేక చేతులెత్తేశారు. మొదట బ్యాటింగ్ అవకాశం వచ్చినా భారీ లక్ష్యాన్ని నిర్దేశించ లేకపోయారు. టర్నింగ్ పిచ్ మీద కోల్‌కతా నైట్ రైడర్స్ స్పిన్ అస్త్రం సునీల్ నరైన్(3-13) విజృంభణతో సీఎస్కే ఆటగాళ్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. విజయ్ శంకర్(29), రాహుల్ త్రిపాఠి(16).. లు కాసేపే నిలబడ్డారంతే.

శంకర్, దీపక్ హుడా(0)లను వరుణ్ చక్రవర్తి ఔట్ చేయగా.. అశ్విన్(1)ను హర్షిత్ రానా పెవిలియన్ పంపాడు. జడేజా(0)ను , ఎంఎస్ ధోనీ(1)ని ఎల్బీగా ఔట్ చేసి సీఎస్కే భారీ స్కోర్ ఆశలపై నీళ్లు చల్లాడు నరైన్.సిక్సర్ల శివం దూబే (31 నాటౌట్) తనదైన శైలిలో సైతం బౌండరీలు కొట్టలేకపోయాడు. డెత్ ఓవర్లలో మూడు బౌండరీలతో 100 దాటించి.. జట్టుకు గౌరవ ప్రదమైన స్కోర్ అందించాడు. ఈ ఎడిషన్‌లో ఇదే అత్యల్ప స్కోర్ కావడం విశేషం.

# ఐపీఎల్‌కు దూరమైనందుకు బాధగా ఉంది..

## ధోనీ అన్నీ సరి చేస్తాడు..!

**చెన్నై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ నుంచి వైదొలిగిన రుతురాజ్ గైక్వాడ్ విచారం వ్యక్తం చేశాడు. అనుకోకుండా ఎడిషన్ మొత్తానికి దూరం కావడం బాధగా ఉందని అన్నాడు. అయితే.. ధోనీ కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశాడీ మాజీ కెప్టెన్. రుతురాజ్ తన గాయం గురించి.. ధోనీ సారథ్యం గురించి మాట్లాడిన వీడియోను చెన్నై ఫ్రాంచైజీ శుక్రవారం తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఐపీఎల్ నుంచి నిష్క్రమించినందుకు మీకే కాదు నాకూ చాలా బాధగా ఉంది. మోచేతి గాయం కారణంగా నేను తప్పుకోవాల్సి వచ్చింది. ఈ కష్ట సమయంలో నాకు మద్దతుగా నిలుస్తున్న అభిమానులకు ధన్యవాదాలు. మీ ప్రేమతో నేను త్వరగా కోలుకుంటాను. ఈ సీజన్ మాకు చాలా సవాల్ విసురుతోంది. నాలుగు మ్యాచుల్లో ఓడిపోయాం. అయితే.. మాకు అన్‌క్యాప్డ్ ప్లేయర్ అయిన ధోనీ రూపంలో చురుకైన వికెట్ కీపర్ ఉన్నాడు. ఇకపై అతడే జట్టును నడిపించనున్నాడు. మహీ భాయ్ సారథ్యంలో మా జట్టు పుంజుకొని విజయాల బాట పడుతుందనే నమ్మకం నాకుంది. నేను డగౌట్‌లో ఉండి మా సహచరులను ప్రోత్సహిస్తాను. పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉన్న సీఎస్కేకు పూర్వ వైభవం తేవాలని ఉంది. అయితే.. పరిస్థితులు మన చేతుల్లో ఉండవు కదా. అందుకే.. మా జట్టు సభ్యులకు ఆత్మవిశ్వాసంగా ఉండాలని చెబుతున్నా. తాలా నాయకత్వంలో చెలరేగిపోవాలని.. ఈ సీజన్‌కు చక్కని ముగింపు పలకాలని ఆశిస్తున్నా అని



రుతురాజ్ వెల్లడించాడు. రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌లో ఆర్చర్ విసిరిన బంతి గైక్వాడ్ ఎడమ మోచేతికి బలంగా తాకింది. దాంతో, ఎముక విరిగినట్టు ఎక్స్-రే, ఎంఆర్ఐ స్కానింగ్‌లో బయటపడింది. ఫలితంగా.. నెల రోజులకు పైగా విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. అందువల్ల.. గైక్వాడ్ కెప్టెన్సీతో పాటు సీజన్ మొత్తానికి దూరం కావాల్సి వచ్చింది.

### అత్యధిక వయస్కుడైన కెప్టెన్

పదిహేడో సీజన్ ముందు రుతురాజ్‌కు పగ్గాలు అప్పగించిన ధోనీ.. మళ్లీ సారథిగా వ్యవహరించనున్నాడు. శుక్రవారం కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్‌లో మహీ చెన్నై సారథిగా టాస్‌కు రానున్నాడు. తద్వారా ఐపీఎల్‌లో అత్యధిక వయస్కుడైన కెప్టెన్‌గా ధోనీ రికార్డు నెలకొల్పనున్నాడు. ఈ సీజన్‌లో 180 ప్లస్ టార్గెట్ అంటే చాలు డీలా పడిపోతున్న సీఎస్కే.. వరుసగా 4 మ్యాచుల్లో చిత్తుగా ఓడింది. అలాంటి జట్టును విజయాల బాట పట్టించడం ధోనీకి కత్తిమీద సామేనని అంటున్నారు విశ్లేషకులు.

# టెస్టుల్లో టైమర్.. కీలక మార్పులకు 'సై' అంటున్న ఐసీసీ..!

**న్యూఢిల్లీ:** కాలానికి అనుగుణంగా క్రికెట్‌లో మార్పులకు శ్రీకారం చుడుతూ వస్తోంది అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్. వరల్డ్ కప్‌లో మహిళా క్రికెటర్లకు ప్రైజ్‌మనీ పెంచడం, పురుషులతో పాటు సమానంగా వేతనం ఇవ్వడం వంటివి మచ్చుకు కొన్ని. వన్డే, టీ20తో పాటు టెస్టు ఫార్మాట్‌ను కూడా సరికొత్తగా మార్చేందుకు ఐసీసీ మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ప్రస్తుతం జింబాబ్వేలో జరుగుతున్న భేటీలోనే జై షా నేతృత్వంలోని ఐసీసీ పలు అంశాలపై చర్చించే అవకాశముంది.

ఐసీసీ దృష్టిలో ఉన్న కీలక అంశాల్లో ఒకటి.. వన్డేల్లో రెండు బంతుల నియమాన్ని రద్దు చేయండి. 50 ఓవర్ల ఫార్మాట్ మాదిరిగానే టీ20ల్లోనూ అండర్ -19 ప్రపంచ కప్ నిర్వహించడం. ఇక మూడోది ఏంటంటే.. టెస్టుల్లో ఓవర్ రేటును లెక్కించడానికి టైమర్ ప్రవేశపెట్టడం. ఆఫ్రికా దేశంలో ఏప్రిల్ 10 నుంచి 13వ తేదీ వరకు జరగనున్న ఐసీసీ సమావేశంలో ఈ మూడు అంశాలపై ప్రకటన వెలువడడం ఖాయం అంటున్నాయి సన్నిహిత వర్గాలు.

వన్డేల్లో ప్రతి జట్టు బౌలింగ్ సమయంలో కొత్త బంతిని ఉపయోగిస్తుంది. ఈ విధానంపై లెజెండరీ ఆటగాడు సచిన్ టెండూల్కర్ సహా పలువురు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.




అందుకు కారణం ఏంటంటే.. కొత్త బంతి మెరుస్తూ ఉండడం వల్ల పేసర్లు రివర్స్ స్వింగ్ రాబట్టలేకపోతున్నారు. 25 ఓవర్లు పూర్తయ్యాక మళ్లీ కొత్త బంతిని తీసుకునే వీలుంది. దాంతో, బ్యాటర్లు అదనపు లబ్ది పొందుతూ బౌండరీలతో చెలరేగుతున్నారు. అందుకే.. బౌలర్లకు కూడా సమానంగా అవకాశం ఉండేలా చూడాలనుకుంటోంది ఐసీసీ. తమ క్రికెట్ కమిటీ సూచన మేరకు రెండు బంతుల నిబంధనను రద్దు చేయడంపై ఆలోచించనుంది.

### టెస్టుల్లో టైమర్

ఐపీఎల్‌లో స్లో ఓవర్ రేటు కారణంగా పలువురు కెప్టెన్లు భారీగా జరిమానా కడుతున్నారు. దాంతో, బీసీసీఐకి పెద్ద మొత్తంలు డబ్బు సమకూరుతోంది.

# చిన్నస్వామి పిచ్‌పై అసంతృప్తి వ్యక్తం చేసిన మెంటార్..!

## డిమాండ్ చేసిన పిచ్ రాలేదన్న దినేశ్ కార్తీక్..!

**బెంగళూరు:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇప్పటి వరకు ఐదు మ్యాచులు ఆడగా.. రెండు మ్యాచుల్లో ఓటమిపాలైంది. ఈ ఓడిన రెండు మ్యాచులు సొంత గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలోనే కావడం గమనార్హం. ఆర్‌సీబీ సొంత మైదానం అస్సలు కలిసిరావడం లేదు. దీనికి గణాంకాలే నిదర్శనం. ఆర్‌సీబీ ఇప్పటి వరకు చిన్నస్వామి స్టేడియంలో 93 మ్యాచులు ఆడగా.. ఇందులో 43 మాత్రమే గెలిచి.. 45 మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఒక మ్యాచ్ టై అయ్యింది. నాలుగు మ్యాచులు ఫలితం తేలకుండానే ముగిశాయి. ఈ క్రమంలో ఆర్‌సీబీ మెంటార్ దినేశ్ కార్తీక్ హోం గ్రౌండ్ పిచ్‌పై ప్రశ్నలు లేవనెత్తాడు. తాము బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌ను డిమాండ్ చేసినప్పటికీ.. ఈ సీజన్‌లో జట్టుకు సవాల్‌తో కూడుకున్న పిచ్‌లు ఉన్నాయన్నారు. ఇంతకు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్యా రహానే సైతం ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై ప్రశ్నలు లేవనెత్తిన విషయం తెలిసిందే. టీమ్ మేనేజ్‌మెంట్ త్వరలోనే క్యూరేటర్‌తో మాట్లాడుతుందని కార్తీక్ తెలిపాడు.

అయితే, పిచ్ స్లోగా ఉండడంతో ఆర్‌సీబీ బ్యాట్స్‌మెన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. గుజరాత్ టైటాన్స్‌తో



జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ జట్టు ఎనిమిది వికెట్లకు 169, ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడు వికెట్లకు 163 పరుగులు మాత్రమే చేయగలిగింది. కార్తీకి మాట్లాడుతూ తొలి రెండు మ్యాచుల్లో మంచి పిచ్‌ను సిద్ధం చేయాలని తాము కోరామని.. కానీ, బ్యాటింగ్‌కు సవాల్‌తో కూడుకున్న పిచ్ తమకు లభించిందని.. పరిస్థితులకు అనుగుణంగా తాము తమవంతు ప్రయత్నం చేశామని చెప్పాడు. క్యూరేటర్‌తో మాట్లాడాలని.. తన పనిని బాగా చేస్తాయనే పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు. రెండు మ్యాచుల్లో పిచ్ ఒకేలా ఉందని.. బ్యాట్స్‌మెన్‌కు సహకరించని పిచ్ దొరకలేదని తెలిపాడు. టీ20 క్రికెట్‌లో లాంగ్ షాట్‌లు, ఫోర్లు, సిక్సర్లు కీలకమైనవని.. టీ20 క్రికెట్ స్వభావం ఏమిటంటే.. అందులో ఎక్కువ పరుగులు చేస్తే.. బ్రాడ్‌కాస్టర్ అంతగా ప్రయోజనం పొందుతారని.. అభిమానులు సైతం సంతోషంగా ఉంటారన్నారు. వారందరూ ఫోర్లు, సిక్సర్లు చూడాలనుకుంటారని.. దాని కోసం తమవంతు పని చేస్తామని చెప్పాడు. ప్రస్తుత చిన్నస్వామి పిచ్‌ను అర్థం చేసుకోవడం.. భారీ షాట్లు ఆడడం సులభం కాదని తెలిపాడు.

టీ20లో కొన్ని షాట్స్ ఆడాల్సి ఉంటుందని.. ఈ ప్రయత్నంలోనే వికెట్ కోల్పోవచ్చని చెప్పాడు. ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లో ఈడెన్ గార్డెన్స్‌లో ఆర్‌సీబీ బెంగళూరు చేతిలో కేకేఆర్ ఓటమిపాలైంది. ఆ తర్వాత పిచ్‌పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈడెన్ గార్డెన్స్‌లో స్పిన్-ఫ్రెండ్లీ ట్రాక్‌ను చూడాలని తాను ఆశిస్తున్నానని చెప్పాడు. స్పిన్ బౌలర్లకు సహాయపడే పిచ్‌ను చూడాలని తాము కోరుకుంటున్నామని చెప్పాడు. ఆ తర్వాత ఓ స్పోర్ట్స్ చానెల్‌తో పిచ్ క్యూరేటర్ సుజన్ ముఖర్జీ మాట్లాడారు. సుజన్ పిచ్‌లో ఎలాంటి మార్పులు చేయబోనని తెలిపారు. ఆర్‌సీబీ స్పిన్నర్స్‌ను ఉదహరించారు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. ఫ్రాంచైజీలకు పిచ్ గురించి ఎలాంటి అభిప్రాయం లేదని.. తాను బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇక్కడి పిచ్‌లు ఇలాగే ఉన్నాయని.. ఇది గతంలో కూడా అలాగే ఉందని తెలిపాడు. ఇప్పుడు పరిస్థితులు మారలేదని.. భవిష్యత్తులో మారబోదన్నారు.

# విశ్వంభర రామరామ పాట ప్రోమో విడుదల




టాకీస్: చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం'విశ్వంభర.' యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రం నుంచి తొలి గీతం 'రామ రామ'ను ఈ శనివారం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ పిల్లలు హనుమంతుడి వేషధారణలో ఉన్నారు. అలాగే బ్యాక్‌డ్రాప్‌లో రాముడి విగ్రహం ఉంది. 'రామ రామ' పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా, ఎం.ఎం.కీరవాణి స్వరపరిచారు. కాగా, ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్లు. కునాల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.



# హాట్ హాట్‌గా తమన్నా..

## మరో స్పెషల్ సాంగ్‌తో వచ్చిన మిల్కీ బ్యూటీ

టాకీస్: బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తుండగా.. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రైడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ఈ చిత్రంలో తమన్నా ఒక ప్రత్యేక గీతంలో (నషా సాంగ్) నటించబోతుంది. తాజాగా దీనికి సంబంధించిన పాటను చిత్రబృందం విడుదల చేసింది. నషా నషా అంటూ ఈ పాట సాగగా.. ఇందులో తమన్నా తన డాన్స్‌తో అలరించింది. ఈ సినిమాలో రితేష్ దేశ్‌ముఖ్, వాణి కపూర్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్, క్రిషన్ కుమార్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను సమ్మర్ కానుకగా మే 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

# కొత్తగా స్కూల్‌కు వెలుతున్నట్లుగా ఉంది

## దర్శకత్వ బాధ్యతలపై హృతిక్ రోషన్



టాకీస్: హీరోగా విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు స్టార్ హీరో హృతిక్ రోషన్. ఇప్పుడీ హీరో దర్శకుడిగా మారనున్న విషయం తెలిసిందే. 'క్రిష్ 4'కు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనిపై ఓ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. ఎంతో భయంగా ఉందన్నారు. నాకు దర్శకత్వంపై మొదటినుంచి ఆసక్తి ఉంది. కానీ, ఇప్పుడు భయపడుతున్నాను. మళ్లీ కొత్తగా స్కూల్‌కు వెళ్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే ఇది నాకు పూర్తి భిన్నమైన రంగం. దర్శకుడు అంటే ఎన్నో సవాళ్లు ఉంటాయి. ఎన్నో పరిశోధనలు చేయాలి. భవిష్యత్తులో ఎందుకు దీన్ని ఎంచుకున్నానా అని కూడా అనిపిస్తుంది. ఇలాంటివి ఎన్నో ఎదుర్కోవాలి. అన్నిటికీ సిద్ధపడే దర్శకుడిగా అడుగులు వేస్తున్నా. ఎప్పుడూ మీ ప్రేమను గుర్తుంచుకుంటానని తెలిపారు.

ఇక హృతిక్ ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి దీనికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో హృతిక్ త్రిపాత్రాభినయంలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. హీరో పాత్రతో పాటు విలన్‌గానూ కనిపించనున్నారట. బాలీవుడ్‌లోని అగ్ర నటీనటులు ఇందులో భాగం కానున్నారట. ప్రీతి జింటా, ప్రియాంక చోప్రా, వివేక్ ఒబెరాయ్, రేఖ ఇందులో నటించనున్నట్లు బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అలాగే ఓ కీలక పాత్రలో నోరా ఫతేహి కనిపించనున్నట్లు సమాచారం.

# మే 9ననే హరిహరవీరమల్లు విడుదల

## రూమర్స్‌కు చెక్ పెట్టిన మూవీ మేకర్స్

**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న సినిమా 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందుతోంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రిలీజ్ కానుంది. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల అవుతున్నట్లు- ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అయితే హరిహర వీరమల్లు విడుదల ఆలస్యం కానున్నట్లు- కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ రూమర్స్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. మే 9న హరిహర వీరమల్లు సినిమాను విడుదల చేయనున్నట్లు- మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. 'రీ రికార్డింగ్,



డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మెరుపు వేగంతో పనులు దూసుకుపోతున్నాయి. ఈ వేసవికి అద్భుతమైన సినిమాను ప్రేక్షకులకు అందిస్తాము. మే 9న హరిహర వీరమల్లు బిగ్ స్క్రీన్‌లలో విడుదల అవుతుంది. మునుపెన్నడూ చూడని సినిమాటిక్ అనుభూతికి ప్రేక్షకులు సిద్ధంగా ఉండండి' అని మేకర్స్ ట్వీట్ చేశారు. పవన్‌కు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం రిలీజ్ చేశారు. ఈ పోస్టుతో నెట్టింట రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు.

హరిహర వీరమల్లు సినిమా రెండు భాగాలుగా రానుంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఇందులో పవన్ కళ్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటించారు. అనుపమ్ ఖేర్, బాబీ దేవోల్, నోరా ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవన్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉ ఒడడంతో ఈ సినిమా షూటింగ్ లేట్ అయింది. ముందుగా మార్చి 28న విడుదల చేయాలని భావించినా.. మే 9కు వాయిదా వేశారు.



# పూరి,ఛార్మిల చిత్రంలో టబూ

**టాకీస్:** వరుస డిజాస్టర్లతో ఇబ్బంది పడుతున్న పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతితో ఒక సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని ఛార్మి కౌర్ నిర్మాతగా నిర్మించబోతున్నారు. ఇక ఈ సినిమాకి సంబంధించి అనేక విషయాలు తెరమీదకి వస్తూనే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో ఈ సినిమాలో టబూ లేదా రవినా టాండన్, ఇద్దరిలో ఒకరు కీలక పాత్రలో నటించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే, ఎట్టకేలకు టబూ ఫిక్స్ అయింది. ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ, పూరి జగన్నాథ్, ఛార్మితో కలిసి టబూతో ఉన్న ఒక ఫోటోని సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. పూరి జగన్నాథ్ చెప్పిన లైన్ విని సేతుపతి బాగా ఎ-క్సై-÷-సట్ అయ్యాడని, ఎప్పుడెప్పుడు సినిమా మొదలు పెడదామా అని ఎదురు చూస్తున్నాడని అంటు-న్నారు. ఇక ఈ సినిమాలో టబూ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్లు-గా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాతో పూరి జగన్నాథ్ మంచి కంబ్యాక్ ఇస్తాడని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు.



# నెగెటివ్ ప్రచారాలపై మండిపడ్డ త్రిష

టాకీస్: సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. వారిది విషపూరితమైన స్వభావం అని పేర్కొన్నారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. విషపూరితమైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని, మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమేస్తుంది. అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. త్రిష ఈవిధమైన పోస్టులు పెట్టడం ఇదేమీ తొలిసారి కాదు. తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే వారిపై గతంలోనూ ఆమె మండిపడ్డారు. వారి ప్రవర్తన ఏమీ బాగోలేదన్నారు. అలాంటి వారి మాటలు పట్టించుకోనని చెప్పారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంతమంది మాత్రం ఆమె యాక్టింగ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఈమేరకు ఆమె గురించి నెగెటివ్ పోస్టులు పెడుతున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.